



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు 12


# శ్రీరక్షా 60 ఫీట్ల రోడ్డు కబ్జా..






- నిబంధనలు పాటించని శ్రీరక్ష సిటీ స్క్వేర్
- అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా
- వికారాబాద్ లో భారీ అపార్ట్మెంట్ నిర్మాణం
- సెట్ బ్యాక్ మాత్రం శూన్యం
- ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్న నిర్మాణదారులు
- అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు




వికారాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః వికారాబాద్ మున్సిపల్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారుతుంది. ఆర్థిక బలం, రాజకీయ పలుకుబడి ఉంటే ప్రత్యేకంగా వికారాబాద్ మున్సిపల్లో ఎలాంటి నిర్యాణమైనా చేపట్టవచ్చు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి అక్రమ నిర్మాణాలు ఈ మద్య కాలంలోనే అనేక జరుగుతున్న విషయం పట్టణ ప్రజలకు తెలిసిందే. తాజాగా మరో నిర్మాణం వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం: 16/3లో ఎకరన్నర విస్తీర్ణంలో భారీ అపార్ట్మెంట్ నిర్మాణం కొనసాగుతుంది. ఈ అపార్ట్మెంట్‌ను శ్రీరక్ష కన్‌స్ట్రక్షన్ అనే నిర్మాణ ధారులు సిటీ స్క్వేర్ పేరుతో నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ అపార్ట్మెంట్ నిర్మాణానికి జూన్-2024లో డిటిసిపి నుండి అనుమతులు పొందారు. ఎక్కరన్నర విస్తీర్ణంలో 3 బ్లాక్‌లుగా విభజించి నిర్మాణం జరుపుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్న... అపార్ట్మెంట్ నిర్మాణం మాత్రం నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మాస్టర్ ప్లాన్ ప్రకారం అపార్ట్మెంట్ ముందు భాగం 60 ఫీట్ల రోడ్డు ఉంది. ఈ 60 ఫీట్ల రోడ్డు నుండి 3 మీటర్లు మిగతా 2లో





# చలి పంజా..!

- ఉమ్మడి జిల్లాలో పడిపోయిన కనిష్ట ఉష్ణోగ్రతలు
- వణుతున్న రెడ్డిపల్లి గ్రామం, 6.5 కనిష్ట ఉష్ణోగ్రత నమోదు
- నవాబుపేటలో 7.8, మౌలాలిలో 9.4 కనిష్ట ఉష్ణోత్రలు నమోదు

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : ఉమ్మడి జిల్లాను గడ్డకట్టించే చలి చుట్టేసింది. ఉన్నట్టుండి ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రలు పడిపోయాయి. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో కనిష్ట ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 6.5 డిగ్రీలు నమోదయ్యాయి. వికారాబాద్ జిల్లా నవాబుపేటలో 7.8లో కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఉప్పల్ పరిధిలోని మౌలాలిలో 9.4 కనిష్ట ఉష్ణోగ్ర నమోదైంది. చలికి తట్టుకోలేక చిన్నా, పెద్ద అందరూ ఇళ్లకే పరిమితమయ్యే పరిస్థితి నెలకొంది. సాయంత్రం 5 గంటల తర్వాత అయి బయట అడుగుపెట్టడం కష్టంగ మారింది. ఉదయం 7 గంటల వరకూ చలి దెబ్బకు చేతులు కాళ్లు నిస్సత్తువగా మారిపోతున్నాయిన గ్రామీణులు చెబుతున్నారు. మరో రెండు రోజుల పాటు చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాత్రి పూట వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రం సుభిక్షం



## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 18): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని, నిర్బంధాలు, కుట్రలు, కుతంత్రాలు లేకుండా స్వేచ్చగా ఎవరి పని వారు చేసుకుంటూ జీవనం వెల్లదీస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన మిగతా 2లో

# పల్లెపోరు.. హస్తం జోరు



- మూడు దశల్లోనూ పై చేయి, 250 స్థానాలు కైవసం
- సర్కారుపై సానుకూలతను పెంచిన సంక్షేమ పథకాలు
- రెండో స్థానంలో బీఆర్ఎస్, చివరి స్థానంలో బీజేపీ మద్దతుదారులు
- ఎమ్మెల్యేల సొంత ఇలాఖాల్లో ప్రభావం అంతంత మాత్రమే

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో ఓటర్లు భారీగా తరలి వచ్చి ఓటేసి సత్తా చాటారు. ఈనెల 11, 14, 17 మూడు దశల్లో నిర్వహించిన పల్లె పోరులో హస్తం హవా కొనసాగింది. మూడు దశల్లోనూ కాంగ్రెస్ పార్టీనే పై చేయి సాధించింది. భారీ సంఖ్యలో పంచాయతీలను కైవసం చేసుకుంది. గత పంచాయతీ ఎన్నికల్లో పట్టు బిగించిన గులాబి దళం పంచాయతీ పోరులో కొంత వెనుకబడింది. బీజేపీ కొన్ని చోట్ల బోణి కొట్టింది. మూడు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక 250 సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ మద్దతుదారులు హస్త'గతం చేసుకున్నారు. బీఆర్ఎస్ మద్దతు దారులు 179 స్థానాలతో సరిపెట్టుకున్నారు. అలాగే బీజేపీ మద్దతు దారులు కొన్ని మండలాల్లో గట్టి పోటీ ఇచ్చినప్పటికీ 48 స్థానాల్లో పాగా వేసింది. పార్టీలకు సంబంధం లేకుండా మరో 48 సర్పంచ్ అభ్యర్థులు విజయదుందుభి మోగించారు. సన్న బియ్యం, రేషన్ కార్డులు, మిగతా 2లో

# శ్రీ రక్షా 60 ఫీట్ల రోడ్డు కబ్జా ..

మూడు విడతల్లో పోలైన ఓట్లు, శాతం

| విడత | మొత్తం ఓట్లు | పోలైన ఓట్లు | శాతం |
|---|---|---|---|
| ఫేజ్-1 | 2,11,544 | 1,87,850 | 88.67 |
| ఫేజ్-2 | 2,27,883 | 1,94,375 | 85.03 |
| ఫేజ్-3 | 2,93,852 | 2,53,371 | 86.22 |

మూడు విడతల్లో గెలుపొందిన ఆయా పార్టీల మద్దతు దారులు

| విడత | జీపీలు | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | ఇతరులు | |
|---|---|---|---|---|---|
| ఫేజ్-1 | 174 | 91 | 66 | 04 | 13 |
| ఫేజ్-2 | 178 | 75 | 65 | 14 | 24 |
| ఫేజ్-3 | 173 | 84 | 48 | 30 | 11 |
| మొత్తం | 525 | 250 | 179 | 48 | 48 |

మూడో విడతల్లో ఏకగ్రీవ జీపీలు ఇలా

| విడత | జీపీలు | ఏకగ్రీవం | ఎన్నికలు జరిగినవి |
|---|---|---|---|
| ఫేజ్-1 | 174 | 06 | 168 |
| ఫేజ్-2 | 178 | 13 | 165 |
| ఫేజ్-3 | 173 | 10 | 163 |
| మొత్తం | 525 | 29 | 496 |

**మొదటిపేజీ తరువాయి...**

వదిలేసి అపార్ట్మెంట్ నిర్మాణం కొనసాగించాల్సి ఉంది. కాని ఆ నిబంధనలు




నిర్మాణ ధారులు పాటించడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. రోడ్డు నుండి సెట్ బ్యాక్ పాటించకపోవడమే కాకుండా ఏకంగా రోడ్డును కబ్జా చేసి నిర్మాణం కొనసాగిస్తున్నట్లు పలువురు మండిపడుతున్నారు. అపార్ట్మెంట్‌కు ఎస్.టి. జూడ్స్ నివాస భవనాల మద్య కూడా సెట్ బ్యాక్ పాటించకపోవడం ఆశ్చర్యకరం. అంతేకాకుండా అపార్ట్మెంట్ వెనుక భాగం ఎలిపి. నెం: 71/97 లే ఔట్ ఉంది. ఈ లేఔట్ - అపార్ట్‌మెంట్ నడుమ సీసీ రోడ్డు ఉంది. ఈ సిసి రోడ్డుకు అపార్ట్మెంట్ నిర్వహకులు ఒకవైపు 23 ఫీట్లు, మరో వైపు 11 ఫీట్లు వదిలేసిన తరువాత సెట్ బ్యాక్ కూడా 2.50 మీటర్ల స్థలం వదిలేసి నిర్మాణం కొనసాగించాలి కాని ఇక్కడ కూడా నిర్మాణ దారులు నిబంధనలు పాటించకుండా నిర్మాణం కొనసాగిస్తున్నట్లు పలువురు మండిపడుతున్నారు.

**చట్టవిరుద్ధంగా నిర్మాణం..**

ఇలాంటి భారీ అపార్ట్‌మెంట్ నిర్మాణదారులు ఖచ్చితంగా ప్రభుత్వ నిబంనధనలు పాటించాల్సి ఉంటుంది. ఫైర్ సేఫ్టీ కోసం అపార్ట్‌మెంట్ చుట్టూ ఖాళీ స్థలం వదలాల్సి ఉంటుంది. ఒకవేళ సెట్‌బ్యాక్ వదలకుంటే ఫైర్ డిపార్ట్‌మెంట్ నుండి ఎన్ఓసి ఇవ్వడానికి నిరాకరించడం జరుగుతుంది. ఇలాంటి కఠిన నిబంధనలు ఉన్నప్పటికి వికారాబాద్ నిర్మిస్తున్న శ్రీరక్ష కన్‌స్ట్రక్షన్ నిర్వహకులు అక్రమంగా రోడ్డును కబ్జా చేసి నిర్మాణం కొనసాగించడం గమనార్హం. తెలంగాణ మున్సిపల్ యాక్ట్-2019 లోని సెక్షన్ 176,177,178, 179 నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ ఉల్లంఘనలపై మున్సిపల్ అధికారులు స్టాప్ వర్క్, జరిమానాలు మరియు కూల్చివేత వరకు చర్యలు తీసుకునే పూర్తి అధికారం మున్సిపల్ అధికారులకు ఉంటుంది. వెంటనే వికారాబాద్ మున్సిపల్ అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణంపై చర్యటు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**మున్సిపాలిటీ అభివృద్ధికి అడ్డంకిగా అక్రమ నిర్మాణాలు..**

# పల్లెపోరు.. హస్తం జోరు



**మొదటిపేజీ తరువాయి...**

ఇందిరమ్మ ఇండ్లు, సన్న వడ్లపై బోనస్, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి తదితర సంక్షేమ పథకాలు కూడా ప్రభుత్వంపై సానుకూలతను పెంచాయని అభిప్రాయపడుతున్నారు.

ఇదిలా ఉండగా ఎమ్మెల్యేల సొంత ఇలాఖాలో డీలా పడినట్లు తెలుస్తంది. షాద్‌నగర్ ఎమ్మెల్యే నియోజకవర్గం సహా స్వగ్రామంలో ప్రభావం చూపలేకపోయారు. పలు మండలాల్లో బీఆర్ఎస్ హవా నడిచింది. చేవెళ్ల నియోజకవర్గంలో 16 స్థానాలు గెలిచినప్పటికీ 10 స్థానాల్లో స్వల్ప మెజారిటీతో గెలిచింది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రాతినిథ్యం వహిసుత్ను శంషాబాద్‌నూ అతితక్కువ ఓట్లతోనే విజయం సాధించారు. అలాగే మహేశ్వరం నియోజకవరగ పరిధిలోని ఫ్యూచర్ సిటీ పరిసర గ్రామాల్లో వ్యతిరేక ఫలితాలు వచ్చాయి.

తొలి విడతలో 174 పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఆరు జీపీలు ఏకగ్రవమయ్యాయి. మిగిలిన 168 జీపీలకు ఎన్నికలు నిర్వహించారు. 88.67 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లోఅత్యధికంగా 91 స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు విజయం సాధించారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ మద్దతు దారులు 66 జీపీలను దక్కించుకున్నారు. 4 జీపీల్లో బీజేపీ మద్దతుదారులు గెలుపొందగా ఇతరులు 13 స్థానాల్లో గెలుపొందారు.

మలి విడతలో 178 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా 13 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగితా 165 స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. 85.03 శాతం పోలింగ్ నమోదైంది. ఈ విడతలోనూ హస్తం పార్టీ మద్దదు దారుల జోరు సాగింది. 75 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు గెలుపొందగా 64 మంది బీఆర్ఎస్ మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలుపొందారు. అలాగే బీఆర్ఎస్ మద్దతు దారులు 14 మంది విజయం సాధించారు. ఇతరులు 24 మంది గెలుపొందారు. మూడో విడతలో 173 జీపీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 10 జీపీల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 163 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 86.22 శాతం పోలింగ్ నమోదైంది. మలి విడతను దాటేసి తుది విడతలో కాంగ్రెస్ మద్దతు దారులు ముందంజలో నిలిచారు. 84 సర్పంచ్ స్థానాలను హస్తగతం చేసుకున్నారు. అలాగే బీఆర్ఎస్ మద్దతు దారులు 48 విజయం సాదించగా బీజేపీకి చెందిన మద్దతు దారులు 30, ఇతరులు 11 మంది విజయం సాధించారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రం సుభిక్షం

**మొదటిపేజీ తరువాయి...**

మాజీ ఎంపిటిసి కావలి శ్రీశైలం ఆద్వర్యంలో డిప్యూటీ సర్పంచ్ అభినవ్‌తో పాటుగా గ్రామ పెద్దలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవలే బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ వార్డు సభ్యురాలు పిట్టల కలమ్మ బోనయ్య తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి సొంత గూటికి చేరుకున్నారు. వార్డు సభ్యురాలు కలమ్మతో పాటుగా డిప్యూటి సర్పంచ్ అభినవ్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ఎలాంటి కష్టం వాటిల్లకుండా నిరతరం ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందరం వెన్నంటే ఉందామని పిలుపునిచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం రావణకాష్టంలా మార్చేశారని, ఇష్టారాజ్యంగా అప్పులు చేసి ప్రతి ఒక్కరి నెత్తిపై భారాన్ని మోపారన్నారు. నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి కృషిచేయాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం దిశగా ముందుకు పోవాలన్నారు. గ్రామాలకు అవసరమైన నిధులను అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుద్దుల మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్ బెంది మోహన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరక్టర్ చంద్రయ్య, సీనియర్ నాయకులు ఆర్ల యాదయ్య యాదవ్, బి. రాజు, నారం రాంరెడ్డి, మదుకర్ గౌడ్, గుడ్డెళ్ల శ్యాంకుమార్, మల్లేష్, రమేశ్, శివకుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి మేడ్చల్‌కు ఏమి చేశారు?

## ● కీసర అభివృద్ధిపై కాంగ్రెస్ నేతల సూటి ప్రశ్నలు

**కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 18):** ఒక ఎంపీగా, ఒక మంత్రిగా, ఒక ఎమ్మెల్యేగా పనిచేసిన మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి, ముఖ్యంగా కీసర మండలానికి ఏం చేశారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి డిమాండ్ చేశారు.

గురువారం కీసరలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,.. మల్లారెడ్డి రాజకీయాన్ని ప్రజాసేవగా కాకుండా వ్యాపారంగా మార్చుకున్నారని ఆరోపించారు. నేడు కీసర అభివృద్ధి కాలేదని మీడియా ముందు వాపోతున్న మల్లారెడ్డి, అధికారంలో ఉన్న సమయంలో అభివృద్ధికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా మేడ్చల్ నియోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహించిన మల్లారెడ్డి, ఆ హోదాలో ఉండి నియోజకవర్గానికి ఎన్ని పరిశ్రమలు తీసుకువచ్చారో ప్రజలకు వివరించాలని విజయ్ రెడ్డి ప్రశ్నించారు. కీసరకు ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేకపోయారని అన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపు విషయంలో ఎంపీగా సంపూర్ణ అధికారాలు ఉన్నప్పటికీ, అప్పట్లో ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని తెలిపారు. అప్పుడు గుర్తుకురాని డంపింగ్ యార్డు సమస్య నేడు గుర్తుకు రావడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు.

ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నారని, ఆ విషయాన్ని పక్కదారి పట్టించేందుకే మల్లారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.

హైదరాబాద్‌లో ఎకరా భూమి రూ.170 కోట్ల వరకు పలుకుతోందని మల్లారెడ్డి స్వయంగా చెప్పారని గుర్తు చేసిన విజయ్ రెడ్డి, కీసరలో భూమి విలువ కోటికి పరిమితం కావడానికి కారణం ఎవరో చెప్పాలన్నారు. ఐటీ కంపెనీ గానీ, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ గానీ, పెద్ద పరిశ్రమ గానీ ఎందుకు



తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. ప్రజల అభివృద్ధిని విస్మరించి తన కాలేజీలు, యూనివర్సిటీలు, స్కూళ్ల విస్తరణపైనే దృష్టి పెట్టారని విమర్శించారు. ఎన్నికల సమయంలో డబ్బు పెట్టి గెలవడం, అనంతరం ఐదేళ్లపాటు ఆ డబ్బు ఎలా తిరిగి సంపాదించాలనే ఆలోచన తప్ప ప్రజాపాలనలో మరేదీ లేదని వ్యాఖ్యానించారు. అధికార పార్టీలో పదేళ్లు ఉండి ఈ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కీసర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపల్లి రవీందర్ పాల్గొన్నారు.

# మొరాయిస్తున్న యుబీడీ వెబ్‌సైట్ సర్వర్

## సర్వర్ సమస్యతో ప్రజలకు ఇబ్బందులు




కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 18): యుబీడీ (యూనిక్ బర్త్ / డెత్ రిజిస్ట్రేషన్) వెబ్‌సైట్ సర్వర్ పని చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల రోజులుగా సర్వర్ మొరాయిస్తుండటంతో (పని చేయకపోవడంతో) ఇబ్బందులకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. బర్త్, డెత్ రిజిస్ట్రేషన్ కోసం కొడంగల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు దాదాపు వంద వరకు దరఖాస్తులను కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంలో అందించారు. కార్యాలయానికి వెళ్లి అడిగితే సర్వర్ సమస్య ఉందని సిబ్బంది చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనన, మరణాల నమోదు లాంటి సేవలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీఐ సత్యనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు...



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 18):** మేడ్చల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణానికి చెందిన టీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ నడికొప్పు నాగరాజు సీఐ సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీఐ సత్యనారాయణ దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 18): మేడ్చల్ ఉమానగర్‌లోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం క్రిస్మస్ శోభతో ముస్తాబై, ఆనందోత్సాహాల మధ్య వేడుకలు సాగాయి. పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఫాదర్ ఇన్నయ్య ముఖ్య అతిథిగా, మిస్టర్ ఎ. రాజారెడ్డి చైర్‌పర్సన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హానరబుల్ గెస్ట్‌గా, సిస్టర్ శౌరిల్లు సుపీరియర్, సిస్టర్ మేరీ ఆఫ్ ద క్రాస్ కరస్పాండెంట్ గెస్ట్ ఆఫ్ ఆనర్‌లుగా హాజరయ్యారు. అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రార్థనా గీతంతో ప్రారంభమైన వేడుకల్లో క్రిస్మస్ సందేశం ప్రతిబింబించేలా విద్యార్థులు యేసుక్రీస్తు జనన ఘట్టాన్ని సందేశాత్మకంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. క్రిస్మస్‌కు సంబంధించిన నృత్యాలు, స్కిట్‌లు, క్యారల్స్ వేడుకలకు ప్రత్యేక శోభను



చేకూర్చాయి. స్యాంటా క్లాస్ రాకతో చిన్నారుల్లో ఉత్సాహం ఉవ్వెత్తున ఎగిసింది. స్యాంటా క్లాస్ అందరికీ చాక్లెట్లు పంచి వేడుకలను మరింత ఉల్లాసంగా మార్చారు. ఈ సందర్భంగా మిస్టర్ ఎ. రాజారెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ బోధించే ప్రేమ, దయ, మానవత్వం వంటి విలువలను ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. అనంతరం అతిథులు కేక్ కట్ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నోజిగూడ శ్రీ సాయి గణేష్ ఎనక్లేవ్‌లో కాలనీ వాసుల స్వయ నిధులతో డ్రైనేజీ ఏర్పాటు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) :** జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్ పరిధి అన్నోజిగూడ శ్రీ సాయి గణేష్ ఎనక్లేవ్‌ల్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యను నివాసితులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీకి పిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు ఎలాంటి పరిష్కారం రాలేదు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, కాలనీ వాసులు స్వయంగా నిధులు సమకూర్చి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. బిజెపి పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో సమస్యలు పెరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరం అని అన్నారు. నివాసులు స్వయంగా ప్రయత్నించి మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం సానుకూలం అని తెలిపారు. ఇది కాలనీలో శుభ్రమైన, ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సదానందం, నరేందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, ఠాగూర్ నాయక్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కొక్కొండ గ్రామానికి నూతన బస్సు సర్వీసులు ప్రారంభించాలి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 18):** కొక్కొండ గ్రామానికి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలని కోరుతూ కోక్కొండ గ్రామ నూతన వార్డు సభ్యుడు, బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ గురువారం మేడ్చల్ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామా రావుకు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం మేడ్చల్ నుంచి రావల్‌కోల్, బస్వాపూర్ వరకు మాత్రమే నడుస్తున్న బస్సును కోక్కొండ వరకు పొడిగించాలని కోరారు. కోక్కొండ గ్రామం నుంచి ప్రతిరోజూ 200 మందికి పైగా విద్యార్థులు మేడ్చల్‌లోని వివిధ విద్యా సంస్థలకు వెళ్తున్నారని తెలిపారు. ఒక్క బస్సు మాత్రమే ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బస్సుల సౌకర్యం సకాలంలో లేకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరమై కూలి పనులకు పరిమితమవుతున్నారని పేర్కొన్నారు. మేడ్చల్ నుంచి వంటిమామిడి బస్సు సర్వీస్ ఉదయం 9 గంటలలోపు డిపోకు చేరేలా చర్యలు తీసుకుంటే విద్యార్థుల చదువులకు ఆటంకం ఉండదన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బద్రి భరత్ కుమార్, నూకల ప్రవీణ్, నాయకులు జూపాలి రాజు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన పల్స మహేష్ గౌడ్‌ను మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు. మేజర్ న్యూస్, కందుకూరు

## మాడ్గుల గ్రామపంచాయతి ఉపసర్పంచ్‌గా సూధిని శరత్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): కాంగ్రెస్ సీనియర్ నేత, మాడ్గుల 1వ వార్డుసభ్యులుగా గెలుపొందిన సూధిని శరత్‌రెడ్డి మాడ్గుల గ్రామపంచాయతి ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు గురువారం మాడ్గుల గ్రామపంచాయతి కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పంచాయతి కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరారెడ్డిల సమక్షంలో శరత్‌రెడ్డి ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శరత్‌రెడ్డి 225 ఓట్లతో ఒక పోస్టల్ బ్యాలెట్‌తో కలుపుకొని 226 ఓట్లు సాధించగా సమీప అభ్యర్థిపై ఆయన 197ఓట్ల మెజార్టీతో మాడ్గుల 1వ వార్డుసభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మాడ్గుల గ్రామపంచాయతి కార్యాలయంలో జరిగిన ఎన్నికలో సూధిని శరత్‌రెడ్డిని ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కంటి శుక్లాల శస్త్రచికిత్స శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

- ఈనెల 21 నుండి 29వరకు మాడ్గుల వాసవీ ఫంక్షన్‌హాల్లో ఉచిత కంటివైద్యశిబిరం
- తొమ్మిదిరోజుల పాటు ఉదయం 9గంటల నుండి మ.1గంట వరకు ఉచిత కంటిపరీక్షలు
- ఈనెల 25 నుండి 29వరకు కంటి శుక్లాల తొలగింపు శస్త్రచికిత్సలు
- వివరాలు వెల్లడించిన టాస్క్ సిఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



ఉచిత కంటివైద్య శిబిరం వివరాలు తెలుపుతున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కంటిచూపు సమస్యలతో బాదపడుతున్న పేదల ఇబ్బందులు గుర్తించి ఐక్యతా ఫౌండేషన్, చైన్న శంకరా నేత్రాలయ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి 29 వరకు మాడ్గుల మండల కేంద్రంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. మాడ్గుల వాసవీ ఫంక్షన్‌హాల్లో ఈనెల 21నుండి 27 వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత కంటి పరీక్షలతో పాటు ఈనెల 25నుండి 29 వరకు ఉచితంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరాన్ని మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినీయోగం చేసుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి కోరారు. ఈసందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన చెన్నై శంకరా నేత్రాలయ కంటివైద్యులచే తమ ఐక్యతా ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తిలలో ఉచిత కంటివైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యేవారందరు విధిగా తమ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని వెంట తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మణికొండ నాయకులు



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః మణికొండ మున్సిపల్‌లోని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్దొళు శ్రీరాములు, వ్యవసాయ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, సంతోష్, రమేష్‌లు కలిసి శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామిని గురువారం బ్రేక్ దర్శనం ద్వారా దర్శనం చేసుకున్నారు.

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొవాలి..



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)ః హైదరాబాద్‌కు మంచినీటిని సరఫరా చేస్తున్న గండిపేట చెరువులో కొంత మంది వ్యక్తులు ఎవ్వరు చూడని సమయంలో సెప్టిక్ ట్యాంక్ ద్వారా వ్యర్థాలను చెరువులో కలుపుతున్న విషయం బయటపడిందని బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు అసాంఘిక శ క్తులు త్రాగు నీటి జలాశయంలోని సెప్టిక్ ట్యాంక్ ద్వారా వ్యర్థాలను కలుపుతుంటే అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం దారుణం అన్నారు. వెంటనే వారిని తెలుసుకొని కఠిన చర్యలు తీసుకొవాలని అన్నారు.

# రాజకీయ నాయకుల్లో మార్పు రావాలి

- భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలి
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18 ): రాజకీయ నాయకుల్లో మార్పులు రావాలి అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు అన్నారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలో బక్కని నర్సింలు మిడియాతో చిట్ చాట్ చేశారు. రాజకీయాల్లో రెచ్చగోట్టే ప్రసంగాల మాటాలు కొంతమందికి హర్షధ్వానాలు పలుకవచ్చు కానీ ప్రజలు మాత్రం ఇలాంటివి హర్షించరు కనుక నాయకులు మాట్లాడే సమయంలో జాగ్రత్తలు పాటించాలని హితువు పలికారు. ఈ మధ్యకాలంలో హోదాలో ఉన్న నాయకులు నోటికి అదుపు లేకుండా దురుసుగా మాట్లాడుతున్నారని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ప్రసంగాలు ఆదర్శంగా ఉండాలని సూచించారు. చట్ట సభల్లో ప్రమాణం చేసి ప్రజాక్షేత్రంలోకిరాగానే వాటిని విస్మరిస్తున్నారు అని అవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మీడియాతో మాట్లాడిన తీరుపై అభ్యంతరంవ్యక్తం చేశారు.నాయకులు హుందాగా మెలగాలని ఎదువారిని కించపరిచే విధంగా మాట్లాడరాదని సూచించారు.ఈ మధ్య జరిగిన స్థానిక ఎన్నికల్లో నాయకులు విచ్చలవిడిగా మధ్యం, డబ్బును అడ్డంగా పెట్టుకోని దర్పం ప్రదర్శించారన్నారు. గెలిచిన తర్వాత ఖర్చు చేసిన డబ్బును రాబట్టుకునేందుకు అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. ప్రస్తుత కాలంలో రాజకీయల వల్ల ప్రజాస్వామ్య విలువలు పతనమౌతున్నాయని అందోళన వ్యక్తం చేశారు.



రాజకీయాల్లో మార్పురావాల్సిన అవశక్యత ఎంతైన ఉందని అన్నారు. నిజాయితీగా ప్రజసేవ చేయలనుకునే నాయకులు ఎన్నికల్లో అయ్యే ఖర్చులకు భయపడి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని అన్నారు. డబ్బు మధ్యం ప్రలోభాల వ్యవహారాల వల్ల సమాజంభ్రష్టుపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో తోకల దామెదర్‌రెడ్డి,ప్రకాష్ తదితరులు పాల్గోన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులను అభినందించిన అందెల శ్రీరాములు యాదవ్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 18): మహేశ్వరం మండలంలో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులను మండల అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుని నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ పాలకవర్గాన్ని శ్రీరాములు యాదవ్ సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరేల కృషి చేయాలని సూచించారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లోను ఇదే సత్తాను కొనసాగించి భారతీయ జనతా పార్టీకి అఖండ మెజారిటీని ఇవ్వాలని నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో డబిల్ గుడా సర్పంచ్ బుగ్గాని యాదమ్మ యాదయ్య, పెద్దమ్మ తండా సర్పంచ్ రవి నాయక్ , గొల్లూరు సర్పంచ్ ధార నరసింహ , ఉపసర్పంచ్ లు అల్వాల ఒంప్రకాశ్,మాజీ సర్పంచ్ శంకర్, కృష్ణానాయక్,గోపాల్ నాయక్ ధార శ్రీనివాస్,ం రఘుపతి గౌడ్ ,బూతుల ఉపేందర్ తొంట యాదయ్య బొర్ర యాదయ్య ఆవుల శ్రీశైలం ం ప్రకాష్, దేవేందర్ జాజిమొగ్గల నర్సింహ్మా, ధార భారత్ నర్సింహ, వార్డు సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బీజేవైఎం నాయకులు ఎ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను... సేవతో మెప్పించాలి!

- వార్డు అభివృద్ధికి కృషి చేయాలి
- ఆదిబట్ల మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) : చిన్న వయస్సులోనే రాజకీయంలోకి వచ్చి సేవ చేస్తూ అందరిని మెప్పించాలని ఆదిబట్ల మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్ నోముల 10వ వార్డు మెంబర్ ఎర్ర శ్రీనివాస్‌కు సూచించారు. గురువారం పల్లె గోపాల్ గౌడ్ కలిశారు. 10వ వార్డు మెంబర్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌ను పల్లె గోపాల్ గౌడ్ అభినందించారు. చిన్న వయస్సులోనే వరుసగా రెండు సార్లు వార్డు మెంబర్‌గా గెలుపొందడం సంతోషకరమన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా సేవే పరమావధిగా గ్రామ ప్రజలకు, 10 వ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తూ 10వ వార్డును గ్రామంలోనే ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని అన్నారు. గతంలో కూడా 4వ వార్డులో ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా చేపట్టినట్లు చెప్పారు. పల్లె గోపాల్ గౌడ్, మా అన్న ఎర్ర అశోక్ గార్ల అండదండలతో, వార్డు ప్రజల సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. నాపై నమ్మకంతో నాకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్ర జంగయ్య, అరుణ్ కుమార్, శేఖర్, శివ, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌గా అధికారం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

★ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతా ★ గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు18): మండంలోని తూప్రాఖుర్దుగ్రామ సర్పంచ్‌గా రాజు గొలూర్లి విజయం సాధిచారు.ఈ సందర్భంగా రాజు గొల్లూరి మాట్లాడుతూ..సర్పంచ్‌గా గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటానని, గ్రామానికి సేవ చేసి రుణ తీర్చుకుంటానని, గ్రామాన్ని పథంలో ఉంచుతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినందు కేఎల్ఆర్,కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలకు అందిస్తానని తెలిపారు.

# కుల్కచర్ల మండలంలో గెలుపొందిన
# సర్పంచ్ అభ్యర్థులు వీరే...



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):** కుల్కచర్ల మండలంలో మొత్తం 33 గ్రామ పంచాయతీలు ఉండగా 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా బుధవారం 3వ విడతలో 29 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. గ్రామాల వారీగా విజేతలు వీరే..



మీర్జాపూర్ గ్రామ సర్పంచ్ కొనేంటి సుజాత మల్లేష్



బాకాపూర్ గ్రామ సర్పంచ్ బసవ మంజుల శేఖర్ గౌడ్



గట్టుపల్లి గ్రామ సర్పంచ్ బొల్లి పద్మరాజు



దేవనోని గూడా గ్రామ సర్పంచ్ నిర్మల నారాయణ



పుడుగుర్తి గ్రామ సర్పంచ్ మల్లమ్మ మల్లేశం



తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ అనూష మేఘరాజ్



తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ లలిత ఆంజనేయులు



కడుమూర్ గ్రామ సర్పంచ్ శివ శంకర్



రాకంచెర్ల గ్రామ సర్పంచ్ కమీలి భాయ్ పెంటయ్య



మన్నెగూడ గ్రామ సర్పంచ్ దరక్షన్ తమన్న అజీమ్ పటేల్



చెన్గోముల్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



సోమన్గుర్తి గ్రామ సర్పంచ్ ఎన్కెపల్లి నర్సింలు



పూడూర్ గ్రామ సర్పంచ్ ఖీజర్ పాషా



కండ్లపల్లి గ్రామ సర్పంచ్ పవిత్ర అబ్రహం



కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి



నిజాంపేట్ మేడిపల్లి గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి



కేరవెల్లి గ్రామ సర్పంచ్ కాటం రామచంద్రయ్య



కంకల్ గ్రామ సర్పంచ్ వీరేశం



కొత్తపల్లి గ్రామ సర్పంచ్ దీపికా పాపిరెడ్డి



మెడికొండ గ్రామ సర్పంచ్ అనిత గోపాల్



మంచన్పల్లి గ్రామ సర్పంచ్ రాఘవేందర్



సిరిగాయ పల్లి గ్రామ సర్పంచ్ అంబటి రాజు



ఎన్కెపల్లి గ్రామ సర్పంచ్ తుంపల్లి దయాకర్



మేడిపల్లి కలాన్ గ్రామ సర్పంచ్ తెలుగు పల్లవి రాజు



పెద్ద ఉమ్మెంతాల్ గ్రామ సర్పంచ్ జానకీ సుభాష్



మిట్ట కంకల్ గ్రామ సర్పంచ్ రావుల గోపాల్



అంగడి చిట్టంపల్లి గ్రామ సర్పంచ్ యాదవ రెడ్డి



రేగడి మామిడిపల్లి గ్రామ సర్పంచ్ భూపతిరెడ్డి



చింతలపల్లి గ్రామ సర్పంచ్ కూని సుగుణమ్మ రాములు

## డిసెంబర్ 21వరకు జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

● రాజీ మార్గమే రాజ మార్గం ● జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):** డిసెంబర్ 21 (ఆదివారం) వరకు జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్ను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ...., క్షణికావేశంలో జరిగిన చిన్న తప్పులు, అనవసర వివాదా లను పరిష్కరించుకోవడానికి లోక్-అదాలత్ ఒక ఉత్తమ అవకాశం అని పేర్కొన్నారు. రాజీ కుదుర్చుకునే అవకాశం ఉన్న అన్ని రకాల కేసుల్లో కక్షిదా రులు పరస్పర అంగీకారంతో రాజీ పడవచ్చని తెలిపారు. న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఆర్థిక, మానసిక ఒత్తిడులను తగ్గించుకోవడానికి లోక్-అదాలత్ ఎంతో ఉపయోగకరమని, రాజీ ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుంద ని అన్నారు. అనవసర గొడవలకు దూరంగా ఉండి, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కాబట్టి, ఈ నెల డిసెంబర్ 21వరకు జరగనున్న జాతీయ మెగా లోక్-అదాలత్‌ను జిల్లా ప్రజలు, కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిరుపేద కుటుంబాలకు
# అండగా ఉంటాం..




ఆర్థిక సహాయం అందిస్తున్న వెంకట్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):** నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని టిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్‌లో వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందడం తో గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో నిరుపేద కుటుంబా లకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హనుమంతు రెడ్డి, బాల్ రెడ్డి, మేకల హనుమంతు,గజ్జి బాల్ రాజు, దయ్యాల మల్లేష్, మిద్దె కిష్టయ్య తదితరులు ఉన్నారు.

# సలీంపూర్ గ్రామంలో ప్రో కబడ్డీ

## ప్రారంభించిన రొయ్యల బాలరాజ్,రమేష్..



దౌల్తాబాద్, మేజర్ న్యూస్(డిసెంబర్ 18): మండలంలోని సలీంపూర్ గ్రామం లో శ్రీ మైసమ్మ జాతర సందర్భంగా ప్రో కబడ్డీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రొయ్యల బాల్ రాజ్, రమేష్ మాట్లాడుతూ.... క్రీడలు ఆడడం వాళ్ళు శారీరకంగా దృఢంగ ఉంటారు అని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల సంతోషంగా ఉంటారు అన్నారు. యువకులకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమం లో రొయ్యల బాల్ రాజ్. రమేష్. మునిగాళ్ళు శివ. పిటి మహేష్ గ్రామ పెద్దలు యువకులు ,వివిధ గ్రామల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ యుటీఎఫ్ మండల నూతన కార్యవర్గం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) ఆమనగల్లు మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఆమనగల్లులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా పి .ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా సరస్వతి, మధుకర్, ప్రధాన కార్యదర్శిగా వి లక్ష్మణ్, కోశాధికారిగా యాదగిరి, కార్యదర్శులుగా బాలమణి, ప్రియాంక, సుహాసిని, సరస్వతి, సుభాష్, కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులుగా లలిత, సంతోష లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రతినిధులుగా చంద్రయ్య, రామ్ జీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి...

**పోలీసుల అనుమతి లేకుండా ఫామ్ హౌస్‌లో ఈవెంట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.. డిసిపి యోగేష్ గౌతమ్**





మొయినాబాద్ మేజర్ న్యూస్ (18) డిసెంబర్ 31వ తేదీన నూతన సంవత్సర వేడుకలు ఫామ్ హౌస్ లో జరుపుకోవాలని పోలీసుల అనుమతి తప్పనిసరి నిషేధిత మారకద్రవ్యాలు ఎవరు ఉపయోగించిన ఈవెంట్స్ మేనేజర్ తో పాటు ఫామ్ హౌస్ ఓనర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ డిసిపి యోగేష్ గౌతమ్ అన్నారు గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంజనా దేవి గార్డెన్ లో ఫామ్ హౌస్ ఓనర్ తో స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిసిపి యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ మొయినాబాద్ మండల్ హైదరాబాద్కు కూతబెట్టి దూరంలో ఉండడంతో తెలంగాణలోనే అత్యధికంగా ఫామ్ హౌస్ లో ఉన్న ప్రాంతంగా పేరు ఉంది మొయినాబాద్ మున్సిపాలిటీ మండల రెవెన్యూలో సుమారు 720 ఫామ్ హౌస్ లు ఉన్నాయని వాటిలో కొందరు సొంతంగా ఫామ్ హౌస్ లో నడుపుతున్నారు మరికొందరు ప్లీజ్ ఇచ్చి ఫామ్ హౌస్ లో నడుపుతున్నారన్నారు అయితే ముఖ్యంగా డిసెంబర్ 31 రోజున ఏ ఫామ్ హౌస్ లోనైనా ఎలాంటి ఈవెంట్స్ కల్చరల్ ఆక్టివిటీస్ చేయాలన్న పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఆయన తెలిపారు నిషేధిత మార్గద్రవ్యాలు వాడితే కాటిన చర్యలు తప్పమన్నారు ఒకవేళ ఫామ్ హౌస్ లో ఈవెంట్స్ చేసుకోవాలంటే ముందుగా పోలీసులు అనుమతి తీసుకొని ఎంత మందితో ఈవెంట్స్ జరుపుతున్నారో తెలిపి మద్యం అనుమతులైన తీసుకోవాలన్నారు ఒకవేళ పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే ఈవెంట్స్ మేనేజర్ తో పాటు ఫామ్ హౌస్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసిపి కిషన్ ఎస్సై నరసింహారావు ఎస్సై నైముద్దీన్ ఎస్సై వెంకన్న పోలీస్ సిబ్బంది పలు ఫామ్ హౌస్ లా ఓనర్లు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 18): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పర్యావరణాన్ని రక్షించుకోవాలని ప్రధానోపాధ్యాయులు అంజయ్య అన్నారు.ఆరోగ్య సంరక్షణలపై జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల బృందం గురువారం డీపీఆర్‌వో ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కందుకూరు బాలికల,బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై తమ ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.దోమలు ప్రభలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాటివల్ల రకరకాల జ్వరాలు వ్యాపిస్తాయని విద్యార్థులు సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కె.గోపాల్,కరుణ,సునీత,వసంత,లక్ష్మి, మరియమ్మ,శ్రీనివాస్‌రాజు, నిఖిలేశ్వర్,లింగ శ్రీనివాస్, స్వప్న,దీక్షిత,బిక్షపతి బాబాజీ,అమూల్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కోల్పోయారు

**★బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మైనార్టీ విభాగం ఉపాధ్యక్షలు దావూద్ ★బైరాగిగూడ సర్పంచ్ పల్సి కృష్ణగౌడ్‌కు సన్మానం**



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 18):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజల విశ్వాసం కోల్పోయారని  బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మైనార్టీ విభాగం ఉపాధ్యక్షలు దావూద్ అన్నారు. మండలంలోని బైరాగిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ బలపరచిన పల్సి కృష్ణగౌడ్, బీఆర్ఎస్ నాయకులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోని వచ్చిన రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క హామీని నెరవేర్చలేదని, గ్రామం పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం తెలిపారని అన్నారు. గతంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధితో బీఆర్ఎస్ సాధ్యమని ప్రజలు విశ్వసించి బీఆర్ఎస్‌ను గెలిపించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పలుస స్వామి, మహ్మద్ సర్వర్, యాచారం జంగయ్య, గుల్వి జంగయ్య, గుల్వి మోహన్, గుల్వి బాబురావు, పలుస సురేష్, నరేందర్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# 53వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన

**“13వ స్ఫూర్తి - రంగారెడ్డి జిల్లాస్థాయి పోటీలు..”**




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం అండ్(2025-26) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్ఫూర్తి, ప్రదర్శన నిర్మాణాత్మక పోటీల్లో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (శ్రీ విద్యా వికాస్ హై స్కూల్ %-% గుర్రంగూడ బ్రాంచ్) మరో ఘన విజయం సాధించింది.ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. జయశ్రీ, సైన్స్ ఉపాధ్యాయుడు డి. శివకుమార్ మార్గదర్శకత్వంలో రూపొందించిన“స్మార్ట్ క్రాడిల్ బేబీ మానిటరింగ్ సిస్టం” మోడల్నెక్స్ట్ లెవెల్‌కు సెలెక్ట్ కావడం విశేషం,శిశువుల భద్రత, ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులకు తక్షణ సమాచారం అందించేలా రూపొందించిన ఈ స్మార్ట్ క్రాడిల్నేటి సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండటంతో న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు.అభినందనలు తెలిపిన స్కూల్ యాజమాన్యం.. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత,డీన్ సతీష్ గౌడ్ విద్యార్థులను డి. జయశ్రీని, ఉపాధ్యాయుడు డి. శివకుమార్‌ను ఘనంగా అభినందించారు.అలాగే స్కూల్ ప్రిన్సిపల్  పి. శివాని విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా  ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఒ)పి. సుశీంద్ర రావ్, చేతుల మీదుగా ప్రదానం చేయడం జరిగిందన్నారు.ఈ అవార్డుల తదుపరి లెవెల్ పోటీలు జనవరి నెలలో కామారెడ్డి జిల్లాలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సృజనాత్మక ఆలోచనతో, సామాజిక అవసరాన్ని గుర్తించి రూపొందించిన ఈ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని విద్యావర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.

# అధికార ప్రతిపక్షాలను వెనుకకు నెట్టాం

- పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలాన్ని పెంచి **12** సర్పంచ్‌లు గెలిచాం
- బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 18): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన 12 గ్రామ పంచాయతీలను కైవసం చేకుకుని ప్రభజనం సృష్టించామని రంగారెరెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ జిల్లా పంచాయతీ రాజ్ సెల్ కన్వీనర్ సాధ మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... బీజేపీ కార్యకర్తలు ఒకేతాటిపై నిలబడి రాత్రింబవళ్లు అహర్నిశలు శ్రమించారని, వారు చేసిన గొప్ప ప్రయత్నం 12 సర్పంచ్ స్థానాలను పొందామన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసాలను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్య పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరి దన్యవాదాలు తెలిపారు. బీజేపీపై అపార నమ్మకంతో విజయాన్ని అందించిన ప్రతి ఓటరుకు కృతజ్ఞలు తెలిపారు. రాబోయే ప్రాదేశిక ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీపీ కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోజిల్లా నాయకులు  సామ సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బొక్క సత్యనారాయణరెడ్డి, బొక్క సురేందర్‌రెడ్డి, సాధ ప్రవీణ్‌రెడ్డి, బొక్క పరశురాంరెడ్డి, ఉపసర్పంచ్ ముచ్చర్ల రవీందర్, హనుమంతుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపూర్ సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పామెన భీమ్ భరత్



షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) షాబాద్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన తోపుగొండ పావని చెన్నయ్య ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భీమ్ భరత్ మాట్లాడుతూ... ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ పార్టీ బలమని,గ్రామస్థాయిలో పార్టీకి వచ్చిన ఆదరణ భవిష్యత్తులో మరింత ప్రజాసేవకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి విజయంలో భాగస్వాములైన నాయకులను, కార్యకర్తలను అభినందించారు.ఈ కార్యక్రమంలో భీమ భరత్ సతీమణి జ్యోతి భీమ్ భరత్, సీతారాంపూర్ వార్డ్ మెంబర్స్,సీనియర్ నాయకులు రాజు, రాములు,శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, మణి,కృష్ణ,అంజి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి గురువారం నగరంలోని ఆయన నివాసంలోమర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేటీఆర్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...నీకు మంచి భవిష్యత్తు ఉందని అభినందించారు. సర్పంచ్ ఎన్నికల వలె ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లోను షాబాద్ మండలంలో మన సత్తా చాటాలని సూచించారు. షాబాద్ మండలంలో  బీఆర్ఎస్ ముందుకు వెళుతున్నదంటే అది నీ వల్లనే జరుగుతున్నదని అవినాష్ రెడ్డిని ఆయన అభినందించారు. రాబోయే రోజులు మనవేనని, నీకు మన పార్టీలో మంచి స్థానం ఉంటుందని భవిష్యత్తు చాలా చక్కగా ఉంటుందని ఆయన అవినాష్ రెడ్డితో తెలిపారు. ఇలాగే ముందుకు వెళ్లాలని, కార్యకర్తలతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. షాబాద్ ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను గెలిచి రావాలని కేటీఆర్ అవినాష్ రెడ్డికి సూచించారు.

# జిహెచ్ఎంసీలో విలీన ప్రాంతాల ఉద్యోగులకు
# 24 శాతం హెచ్ఆర్ఏ, సీసీఏ అమలు చేయాలి

● ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే అలవెన్సులు

టీజీవో జిల్లా అధ్యక్షుడు జి. వినోద్ కుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): జిహెచ్ఎంసీ పరిధిలోకి ఇటీవల విలీనమైన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు 24 శాతం హౌస్ రెంట్ అలవెన్స్ (హెచ్ఆర్ఏ)తో పాటు సిటీ కంపెన్సేషన్ అలవెన్స్ (సీసీఏ)ను ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే అమలు చేయాలని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవోస్), మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీజీవో జిల్లా అధ్యక్షుడు జి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.264 (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ),జి.ఓ.ఎం.ఎస్. నెం.66 (జిహెచ్ఎంసీ-1)తో పాటు తెలంగాణ రాష్ట్ర గెజిట్ (02-12-2025) ప్రకారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పలు మున్సిపల్ ప్రాంతాలు జిహెచ్ఎంసీ పరిధిలోకి విలీనమైనట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి తదితర మున్సిపల్ ప్రాంతాలు జిహెచ్ఎంసీ సరిహద్దుల నుంచి 8 కిలోమీటర్ల రేడియల్ పరిధిలోకి వస్తున్నందున, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 24 శాతంతో పాటు సీసీఏను నిబంధనల ప్రకారం పెంచి అమలు చేయాల్సిన అర్హత పూర్తిగా వారికి ఉందని టీజీవో ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జి. వినోద్ కుమార్ మాటాడుతూ,.. జిహెచ్ఎంసీలో విలీనమైనందున వారికి అలవెన్సులు అమలు చేయాలని,లేని పక్షంలో దాని వల్ల ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నప్పటికీ అమలులో జాప్యం జరుగుతోందని పేర్కొంటూ, వెంటనే సంబంధిత ఉత్తర్వులు జారీ చేసి ఉద్యోగులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ను కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం టీజీవోస్ నిరంతరం కృషి చేస్తుందని, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎ. కురుమూర్తి, వైస్ ప్రెసిడెంట్లు టి. ఝాన్సీ రాణి, డి. రవీందర్, ఆఫీస్ సెక్రటరీ ఎన్. సాయి కుమార్, జాయింట్ సెక్రటరీ ఆర్.ఎం.వి. ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా వ్యవహరించొద్దు

ధర్మకర్తల ప్రవర్తనపై ఈఓ భాగ్యలక్ష్మీ ఆవేదన



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):** యంనంపేట్ శ్రీ రంగనాథ, వెంకటేశ్వర స్వామి ఆలయంలో విధి నిర్వహణకు అడ్డంకులు సృష్టిస్తూ, ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా పాలకవర్గ సభ్యులు వ్యవహరిస్తున్నారని ఈఓ భాగ్యలక్ష్మీ ఆరోపించారు. పోచారం సర్కిల్ పరిధిలోని యంనంపేట్ శ్రీ రంగనాథ, వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...పాలకవర్గ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కమిటీ చైర్‌పర్సన్ భర్తతో పాటు కొంతమంది డైరెక్టర్లు తనపై, ఆలయ సిబ్బందిపై దుర్భాషలాడుతున్నారని విమర్శించారు. భక్తుల ముందే నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తూ దేవాదాయశాఖ అధికారులను దొంగలు అంటూ సంబోధించడం విచారకరమని మండిపడ్డారు. తాను చేపట్టే ప్రతి పనికీ పాలకవర్గం అడ్డుపడుతుందనీ, ఇన్నాళ్లు మౌనం పాటించినప్పటి కీ ఇప్పుడు పత్రికల ద్వారా తప్పుడు ప్రచారం జరగడంతో మీడియా ముందుకు రావాల్సి వచ్చిందని పేర్కొన్నారు.భక్తులు వ్రతాలు చేయించు కునేందుకు వచ్చినపుడు వారి ముందు బెదిరింపులకు దిగడం తగదని హెచ్చరించిన ఆమె, ఆలయ అర్చకులను కూడా బెదిరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లడించారు. ఇలాంటి చర్యలు మంచివి కాదని హెచ్చరిస్తూ, ఇప్పుడు అయినా ఆలయ అభివృద్ధి దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతంగా ఉంటేనే విధులు సక్రమంగా నిర్వహణ

● పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం - సీఐ శ్రీనాథ్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 18):**

పోలీసు సిబ్బంది ఆరోగ్యవంతంగా ఉంటేనే తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలరని, విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ అన్నారు. గురువారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్‌కు చెందిన షెనాయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని షెనాయ్ హాస్పిటల్ డైరెక్టర్లు అర్జున్ దీన్ దయాల్, అంకిత దీన్ దయాల్ సౌజన్యంతో నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ, పోలీసు విధులు ఎప్పుడూ బిజీగా, ఒత్తిడితో కూడుకున్నవని, ఈ కారణంగా చాలామంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితి ఉందన్నారు. విధులు ఎంత ముఖ్యమో కుటుంబం కూడా అంతే ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా షెనాయ్ హాస్పిటల్ సహకారంతో ఈ వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ డైరెక్టర్లు, డాక్టర్లు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంబీబీఎస్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అశోక్ పిళ్లై మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరంలో భాగంగా బీపీ, షుగర్, థైరాయిడ్, ఆర్‌బీఎస్, కొలెస్ట్రాల్, సీబీపీ వంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్య నివేదికలు అందిన అనంతరం సంబంధిత డాక్టర్లను సంప్రదించి వారి సూచనల మేరకు చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ పిళ్లై, డీఐ రాజు, అడ్మిన్ ఎస్సై సోమిరెడ్డి, ఎస్సై కృష్ణ, ఎస్సై రమేష్, మార్కెటింగ్ మేనేజర్ మచ్చేందర్ యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్లు వంశీ, సుమన్, సంపూర్ణ, హీనా తదితరులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి తన కుమార్తె సరియు జన్మదినం సందర్భంగా గురువారం ఔషపూర్ లో తన వైయస్సార్ ట్రస్టు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులకై దరఖాస్తులను స్వీకరించి, జారీ అయిన కార్డులను అందించి సేవా గుణాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచి ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కరుణాకర్, బిజెపి యువ నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు. **ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 18):**

# మైతాఖన్ గూడ ఉప సర్పంచ్‌గా లింగంపల్లి రాజశేఖర్ రెడ్డి....



నవాబ్ పేట్ ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 18): నవాబుపేట్ మండలం మైతాబ్ ఖన్ గూడ ఉప సర్పంచ్‌గా లింగంపల్లి రాజశేఖర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 14 లో జరిగిన సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలలో మైతాబ్ ఖన్ గూడ గ్రామం ఏడవవార్డు సభ్యుడుగా ఏకగ్రీవం కావడంతో సభ్యులందరూ కలిసి రాజశేఖర్ రెడ్డిని ఉప సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..వార్డు సభ్యుడుగా గ్రామ ఉపసర్పంచిగా నాకు అవకాశం ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మైతాబ్ ఖన్ గూడ గ్రామ అభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలలో మండలంలోని అనేక గ్రామంలో యువతకు అవకాశం కల్పించినందుకు ఓటర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# భూవివాదంపై న్యాయమే లక్ష్యం

● డాక్యుమెంట్ల నిశిత పరిశీలన తర్వాతే తుది నిర్ణయం

● ఎవరికీ అన్యాయం జరగదు

● ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్,18):**

మల్కాజిగిరి మండలంలోని సర్వే నంబర్ 354లో ఉన్న భూవివాద స్థలానికి సంబంధించి ఇరువర్గాల డాక్యుమెంట్లను నిశితంగా పరిశీలించి, ఎవరికీ అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పష్టం చేశారు. గురువారం వివాదాస్పద భూస్థలాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన, ఈ సందర్భంగా మాట్లాడుతూ,..

ఇరువర్గాలు సమర్పించిన పత్రాలను పూర్తిస్థాయిలో వెరిఫికేషన్ చేసి పంచనామా తయారు చేసి, పూర్తి నివేదికను కమిషన్ కార్యాలయానికి పంపాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఒక వర్గం చూపించిన డాక్యుమెంట్లతో పాటు వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి న్యాయపరమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని, వారి భూమిని వారికి దక్కేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని చైర్మన్ భరోసా ఇచ్చారు.



# ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డికి 1121 ఓట్ల మెజార్టీ

● ఆర్కపల్లి జి.పి ఎన్నికలో1121 ఓట్లు దక్కించుకుని రాష్ట్ర మెజార్టీలో రెండో స్థానం కైవసం చేసుకున్న కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):**
మాడ్గుల మండలంలో ఈనెల 17న జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల్లో ఆర్కపల్లి గ్రామపంచాయతి సర్పంచ్‌గా గెలుపొందిన కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి 1121 ఓట్లు దక్కించుకుని రాష్ట్రవ్యాప్తంగా వెల్లడైన ఫలితాల మెజార్టీలో రెండో స్థానంలో నిలిచారు. ఆర్కపల్లి గ్రామపంచాయతిలో మొత్తం 2107 ఓట్లు పోల్ కాగా సర్పంచ్ అభ్యర్థులుగా నలుగురు బరిలో ఉండగా కల్లు భాగ్యలక్ష్మికి 1394 ఓట్లు, దండు రజితకు 273 ఓట్లు, ముకురోజు కలమ్మకు 176 ఓట్లు, యాచారం శిరీషకు 175 ఓట్లు, తోలు పుష్పలతకు 24 ఓట్లు రాగా 65 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. కాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కూడలో సర్పంచ్‌గా గెలుపొందిన అభ్యర్థి 1430 ఓట్లు దక్కించుకుని మెజార్టీలో ప్రథమస్థానంలో నిలువగా మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్‌గా గెలుపొందిన కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి 1121 ఓట్లు సాధించి మెజార్టీలో రెండో స్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది.



## జీహెచ్ఎంసీ విలీన మున్సిపాలిటీల ఉద్యోగులకు
# సవరించిన హెచ్ఆర్ఏ, సీసీఏ అమలు చేయాలి

● కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి టీఎన్‌జీవోస్ సంఘం వినతిపత్రం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 18):**
జీహెచ్ఎంసీ పరిధిలోకి ఇటీవల విలీనమైన మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సవరించిన గృహభత్యం (హెచ్ఆర్ఏ), నగర పరిహార భత్యం (సీసీఏ) అమలు చేయాలని కోరుతూ, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా టీజేఏసీ చైర్మన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాశ్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలను వివరించారు. తెలంగాణ గెజిట్ నోటిఫికేషన్ నెం. 1842/TPS/HO/GHMC/2025 (తేది: 09-12-2025) ప్రకారం జిల్లాలోని కొన్ని మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీ పరిధిలోకి విలీనం చేసిన నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు అధిక జీవన వ్యయాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 24 శాతం, సీసీఏ రూ.1,250 చొప్పున ప్రతినెల అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జీహెచ్ఎంసీ పరిధి నుంచి ఎనిమిది కిలోమీటర్ల వ్యాసార్థంలో ఉన్న యెల్లంపేట, అలియాబాద్, మూడుచింతలపల్లి ప్రాంతాలకు వర్తించే నిబంధనలను పరిగణనలోకి తీసుకొని, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఇదే విధమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ సానుకూలంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఈ ప్రతినిధ్యాన్ని అనుకూలంగా పరిగణించి ఉత్తర్వులు జారీ చేస్తే ఉద్యోగుల ఆర్థిక భద్రత మరింత బలపడుతుందని బి. రవి ప్రకాశ్ పేర్కొన్నారు. అనంతరం కీసర ఆర్డీఓ కార్యాలయంలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని, కలెక్టర్ కార్యాలయంలో విశిష్ట సేవలు అందించినందుకు ఆర్డీఓ కార్యాలయ డీఏఓ రామ్ మోహన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్ (కలెక్టరేట్ యూనిట్), లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆర్వోపై ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు...

● ఆర్వో,పంచాయతీ సెక్రెటరీ సస్పెండ్ చేయాలని డిమాండ్.. ● ఉప సర్పంచ్ ఎన్నిక రద్దు చెయ్యాలి.. ● కలెక్టర్, ఎంపీడీవో కార్యాలయాలను ఫిర్యాదు..



పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 18): ఉప సర్పంచ్ ఎన్నిక లాంఛనంగా జరగలేదని ఉప సర్పంచ్ ఎన్నికను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు ఆరోపించారు.గురువారం మండల పరిధిలోని దేవనోని గూడా గ్రామ వార్డు సభ్యులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పాండుకు,జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల అధికారి (ఆర్వో) పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమకు 5 మంది సభ్యులు కోరం ఉన్నప్పటికీ తమ మద్దతుదారులకు కాకుండా ముగ్గురు సభ్యులు ఉన్న సర్పంచ్ వర్గానికి ఉప సర్పంచ్ని ఎలా ఎన్నిక చేస్తారని ప్రశ్నించారు. తమ ప్రమేయం లేకుండా జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికలు రద్దుచేసి తిరిగి నిర్వహించాలని కోరారు. ఎన్నికల నిబ్బందులకు వ్యతిరేకంగా వ్యవహరించిన ఆర్వో,పంచాయతీ సెక్రెటరీలపై ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.మూడో విడత ఎన్నికల్లో వార్డు సభ్యులుగా గెల్పొందారని తమ వద్ద సంతకాలు తీసుకొని మోసం చేశారని ఆరోపించారు. తక్షణమే ఉపసర్పంచ్ ఎన్నికలు రద్దు చేసి నూతన ఉపసర్పంచ్ కొరకు ఎన్నికను నిర్వహించాలని కోరారు. లేని పక్షంలో ఐదు మంది సభ్యుల ముకుమ్మడిగా రాజీనామా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామచందర్ ప్రకాష్ అంజయ్య దస్తయ్య గ్రామస్తులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ తక్కళ్ళపల్లి రాజేందర్ సేవలు మరవలేనివి

● టిడబ్ల్యుజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యాక్ష్య కార్యదర్శులు శేరిబాయి గణేష్ మైల సైదులు ● జర్నలిస్ట్ రాజేందర్ కుటుంబాన్ని పరమార్శించిన టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు



రాజేందర్ కుటుంబాన్ని పరమార్శించిన టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా నాయకులు, జర్నలిస్టులు

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (డిశంబర్ 18) : తలకొండపల్లి మండల సీనియర్ జర్నలిస్ట్ కీర్తిశేషులు తక్కళ్ళపల్లి రాజేందర్ కుటుంబాన్ని గరువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేష్ నాయకులు పరమార్శించారు. ఇటివల గుండెపోటుతో మృతి చెందిన తక్కళ్ళపల్లి రాజేందర్ స్వగృహానికి వెళ్ళిన టిడబ్ల్యుజేఎఫ్ రంగారడ్డి జిల్లా అద్యాక్ష్యులు శేరిబాయి గణేష్, కార్యదర్శి సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజపాషా (కేపి) బాదిత కుటుంబాన్ని పరమార్శించి వారికి మనోధైర్యాన్ని అందించాలరు. ఈ సందర్బంగా టిడబ్ల్యుజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యాక్షులు శేరిబాయి గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో మెరుగైన పాత్ర పోషించారన్నారు. అనేక సేవాకార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు అందిన సేవలకు ఇటివల దళిత రత్న అవార్డును అందుకోవడం జరిగిందని, తెలంగాణ ఉధ్యమంలో కీలక భూమిక పోసించిన రాజేందర్ అకస్మిక మృతి వారి కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు. రాజేందర్ జర్నలిస్టుగా కోనసాగుతూ ఆయన ప్రజలకు చేసిన సేవలను ఈ సంర్బంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అద్యాక్షులు శేరిబాయి గణేష్, కార్యదర్శి మైల సైదులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ్మారెడ్డి, షాద్‌నగర్ డివిజన్ అద్యాక్షులు రాఘవేందర్‌గౌడ్, ఆమన్‌గల్ బ్లాక్ అద్యాక్షులు దర్వుల శంకర్, కార్యదర్శి చప్పిడి తిరుపతి, కాలే శేఖర్, తూర్పు శ్రీను, రాజేందర్ తండ్రి రిటైడ్ ఉపాధాయయలు కృష్ణయ్య, రాజేందర్ సతీమణి రమాదేవి, కూతురు జెస్సికా, ఇద్దరు కుమారులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# కలెక్టరేట్ ఉద్యోగులకు 11-24 శాతం పెరిగిన హెచ్ఆర్ఏ

● కలెక్టర్ నారాయణరెడ్డిని సన్మానించిన గెజిటెడ్ అధికారులు



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18) : హెచ్ఆర్ఏ 11 శాతం నుంచి 24 శాతంకు పెగిన నేపథ్యంలో కలెక్టరేట్ ఉద్యోగులు హర్శం వ్యక్తం చేశారు. గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా జీజీవో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి, అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్, శాంతిశ్రీ, అనిత, రాకేష్, సైదమ్మ, పద్మావతి, బాలరాజ్, బాలేశ్వరి, మసూద్ అలీ, పావని తదితరులున్నారు.

# కందుకూరులో గెలుపొందిన నూతన సర్పంచ్‌లు

## కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీలలో గెలుపొందిన సర్పంచ్‌లు


అగర్‌మియాగూడ:బెల్లిస్వప్న శ్రీనివాస్


ఆకులమైలారం :ఎర్రుల నరేష్


అన్నోజిగూడ :రమావత్ సురేష్


బాచుపల్లి :కొంతం సబిత యుగేందర్‌రెడ్డి


బైరాగిగూడ: పల్స కృష్ణగౌడ్


బేగరికంచ: వెంకటేష్


బేగంపేట్ : జాపాల పూజహరిబాబు


చిప్పలపల్లి: లలితకుమార్


దెబ్బడగూడ:మల్లేపల్లి బాల్‌రాజ్


దాసర్లపల్లి :టేకుమల్ల బాల్‌రాజ్


దాసర్లపల్లి తండా:వాంకడావత్ బుజ్జి


దావూద్‌గూడతండ:ముడావత్ హన్మంత్ నాయక్


ధన్నారం :మంద రమేష్


గూడూరు :ధార కరుణకుమార్


గుమ్మడవెల్లి: పల్స మహేష్ గౌడ్


జబ్బార్ గూడ: మాసన్నగారి సతీష్‌రెడ్డి


జైత్వారం : బైరు కొండల్‌రెడ్డి


కందుకూరు: సరికొండ పాండు


కటికపల్లి : మేకం భాగ్యలక్ష్మీశ్రీకాంత్


కొలనుగూడ: బీరప్ప


కొత్తగూడ: బొక్క సువర్ణ అంజిరెడ్డి


కొత్తూర్ : మండల కృష్ణ


మీర్‌ఖాన్‌పేట్:ఆలూరి నరేష్



మాధాపూర్: బూర మాధురి దిలీప్‌గౌడ్


ముచ్చర్ల: ఊటు పద్మ


మురళినగర్ : నేహ భాస్కర్


నేదునూరు: కాసుల స్వాతి రామకృష్ణారెడ్డి


పెద్దమ్మ తండ : సబావత్ మంగ్లీ


పులిమామిడి : ఎ.రమేష్


రాచులూరు: తిరుగమల్ల సుమలత కృష్ణ

# కందుకూరులో గెలుపొందిన నూతన సర్పంచ్‌లు

## కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీలలో గెలుపొందిన సర్పంచ్‌లు


సాయిరెడ్డిగూడ:కొంగల్ల అనిత కృష్ణ


సరస్వతిగూడ : కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్‌రెడ్డి


సార్లరావులపల్లి :విస్లావత్ శ్రీనునాయక్


తిమ్మాపూర్ :గానుగుపేట అంజమ్మ

# మేడ్చల్ ప్రజల అభివృద్ధిని తాకట్టు పెట్టిన మల్లారెడ్డి రాజకీయాలు

● కాంగ్రెస్‌తో అపవిత్ర కలయిక ప్రజల పాలిట శాపం ● ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 18):** మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీతో అపవిత్ర కలయికకు పాల్పడుతూ నియోజకవర్గ ప్రజల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నారని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. షామీర్పేటలో మేడ్చల్ జిల్లా రిపోర్టర్లతో గురువారం నిర్వహించిన మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,.. మేడ్చల్ నియోజకవర్గం అసమర్థుల చేతిలో అన్యాయానికి గురవుతోందన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి కేవలం తన విద్యా వ్యాపారం, భూదాహం కోసమే ఎమ్మెల్యే పదవిని ఉపయోగించుకున్నారని, ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనలో మల్లారెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ విలీన అంశంపై అసెంబ్లీలో ఒక్క మాట కూడా మాట్లాడని ఎమ్మెల్యే, సోషల్ మీడియాలో అటెన్షన్ కోసం జీహెచ్ఎంసీ వద్ద దొంగ నాటకాలు చేస్తున్నారని మండిపడ్డారు. తన సొంత భూమిలో హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉత్సాహం, కేవలం కొద్దిదూరంలో కష్టాల్లో ఉన్న షామీర్పేట బీసీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులను పలకరించడానికి చూపలేదని విమర్శించారు. ఇది ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొంటూ, మల్లారెడ్డి తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీలోని నాయకులు తమ తనయుల రాజకీయ భవిష్యత్తు కోసం నియోజకవర్గ రూపురేఖలను ఇష్టానుసారంగా మార్చి, డివిజన్ల విభజనలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. రిజర్వేషన్ల కోసం ఓటర్ల జాబితాల్లో చారిత్రాత్మక అవకతవకలు జరిగాయని, ఒక పోలింగ్ బూత్‌లో పురుష ఓటర్ల కంటే దాదాపు 200కు పైగా మహిళా ఓట్లు నమోదవడం ఇందుకు నిదర్శనమన్నారు.

హెచ్ఎండిఏ పర్మిషన్ల పేరుతో వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానాకు వెళ్లినా, అందులో పదో వంతు కూడా మేడ్చల్ అభివృద్ధికి తీసుకురాకపోవడం హేయమైన చర్యగా అభివర్ణించారు. శరవేగంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో 50–70 వేల ఓట్లతో ఒక డివిజన్ ఏర్పాటు చేస్తూ, తమకు అనుకూలంగా మాత్రం 18 వేల ఓట్లతో డివిజన్ ఏర్పాటు చేసి అధికారంలోకి రావాలనే దుర్బుద్ధితో పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు.

కేంద్రంలో మల్కాజ్‌గిరి ఎంపీగా ఈటల రాజేందర్ జాతీయ రహదారులు, రైల్వే, విద్యాశాఖ మంత్రులతో సమన్వయం చేస్తూ నిధుల మంజూరుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని కొనియాడారు. రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపుతామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన అభ్యర్థులతో ప్రజాక్షేత్రంలో పోటీ చేసి గెలిచే సత్తా బీజేపీకి ఉందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గొంగళ్ల బాలేష్, సముద్రాల హంస కృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి విలాసాగరం సుదర్శన్, శామీర్పేట మండల అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పీబీ సూర్యనగర్‌లో యుజీడి పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని పీబీ సూర్యనగర్ లో 8 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన యుజీడి పనులను గురువారం కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ ప్రారం భించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అప రిష్కృతంగా ఉన్న సమస్యలను కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పరిష్కరించారన్నారు. చాలా ఏళ్ల తర్వాత మా కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందంటూ, కాలనీ అభివృద్ధికి సహకరించిన కార్పొరేటర్ కు ఈ సందర్భంగా వారు కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాండురంగగుప్తా, గోపాల్ గౌడ్, మల్లేశ్వరరావు, మోహన్ రావు, బీరప్ప, శంకర్, సుధాకర్, బిజెపి మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు,సీనియర్ నేత అనిపెద్ది సాయిబాబు, శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నేత, శివ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో క్వాంటమ్ ఏఎంసీ కార్యాలయం ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : క్వాంటమ్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ (క్వాంటమ్ ఏఎంసీ) హైదరాబాద్‌లో నూతన కార్యా లయాన్ని ప్రారం భించింది. ఇది దక్షిణ భారతంలో తమ ఉనికిని బలోపేతం చేసే కీలక అడుగని క్వాంటమ్ ఏఎంసీ సీఈఓ సీమంత్ శుక్లా తెలిపారు. వేగంగా ఎదుగుతున్న తెలంగాణ ఆర్థిక మార్కెట్‌కు మరింత సమీపంగా, పెట్టుబడిదారులకు నాణ్యమైన, విశ్వసనీయ పెట్టుబడి పరిష్కారాలు అందించడమే లక్ష్యమన్నారు. గత మూడు నెలల్లో ఇది కంపెనీ ప్రారంభించిన రెండో కార్యాలయం కాగా, త్వరలో దక్షిణ భారతంలో మరో కార్యాలయం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్వాంటమ్ అడ్వైజర్స్ ఎండీ %డ% గ్రూప్ హెడ్ (ఈక్విటీస్) ఐవీ సుబ్రమణ్యం మాట్లాడుతూ హైదరాబాద్ టెక్నాలజీ, ఆవిష్కరణలు, ఆర్థిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన నగరమన్నారు. ఇక్కడి పెట్టుబడిదారుల అవసరాలకు అనుగుణంగా సరళమైన, పరిశోధన ఆధారిత, దీర్ఘకాలిక పెట్టుబడి అవకాశాలను అందించేందుకు క్వాంటమ్ కట్టుబడి ఉందన్నారు.

## ‘సమస్యలు పరిష్కరిస్తాం’–కార్పొరేటర్ పావని



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 22ల క్షలతో చేపట్టిన నూతన సీసీరోడ్డు నిర్మాణ పనులను గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ పరిశీలించారు. పాత మయూరి థియేటర్‌లేన్‌లో భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్‌మెంట్ నుడి మెయిన్ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ పరిశీలించారు. స్ట్రీట్‌లైట్స్,సీవరే జ్ సమస్యలను స్థానికులు కార్పొరేటర్‌కు వివరించారు. బీజేపీ నేత ఏ.వినయ్‌కుమార్, వి.నవీన్‌కుమార్, రత్నసాయిచంద్, దామోదర్ శ్రీకాంత్, వీఎస్టీరాజు, పి.నర్సింగ్‌రావు, సురేశ్‌రాజు, ఆనందరావు, ఇ.శ్రవణ్‌కుమార్, అశోక్,జ్యోతిరెడ్డి, అంజన,స్థానికులు పాల్గొన్నారు.

## సుభద్రనగర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పోరేటర్ కళ్లెం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సుభద్రనగర్ కాలనీలో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ప్రస్తుత పనుల ప్రగతి, నాణ్యత పని తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ దామోదర్‌రావు, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేష్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షులు రామచంద్రరావును మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలో ఎస్ఐఆర్ అమలు అంశంపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా పార్లమెంట్ ప్రసంగంపై నిర్వహించిన ప్రత్యేక చిత్ర ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన చిత్ర ప్రదర్శనను బిజెపి నాయకులతో కలిసి లచ్చిరెడ్డి తిలకించారు.

## గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా...

### ఎన్కెపల్లి సర్పంచ్ దయాకర్



పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 18): గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నూతన సర్పంచ్ దయాకర్ పేర్కొన్నారు. తుది విడత ఎన్నికల్లో సర్పంచ్‌గా విజయం సాధించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజలు తన పై విశ్వాసం ఉంచి భారీ మెజార్టీతో గెలిపించినందుకు వారికి రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని గ్రామాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ సహ కారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో గెలుపోట ములు సహజమేనని గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):ముగ్గురు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన దారపల్లి యాదయ్య, ఒక సంవత్సరం క్రితం తన భార్య వరలక్ష్మి (32), ముగ్గురు పిల్లలు రాంప్రసాద్ (13), సాయి (10), అఖిల (8) తో కలిసి జీవనోపాధి కోసం మహబూబ్ నగర్ నుంచి మహేశ్వరం మండలం, తుక్కుగూడకు వచ్చి నివసిస్తున్నారు. యాదయ్య కూలి పని చేస్తున్నాడు, అతని భార్య తుక్కుగూడలోని ఓ హోటల్ లో పనిచేస్తుంది. ఈనెల 16న ఉదయం 9 గంటలకు అతని భార్య హోటల్ లో పనికి వెళ్ళింది. వారి పిల్లలు పాఠశాలకు వెళ్ళగా, యాదయ్య పని లేకపోవడంతో ఇంట్లోనే ఉన్నాడు. అదే రోజు సాయంత్రం వారి పిల్లలు పాఠశాల నుండి ఇంటికి తిరిగి వచ్చి, వారి తల్లి పనిచేస్తున్న హోటల్ కు వెళ్లారు. కొంత సమయం తర్వాత వారు తిరిగి రాకపోవడంతో యాదయ్య హోటల్ కు వెళ్లి చూడగా అక్కడ అతని భార్య పిల్లలు కనిపించలేరు. దీంతో యాదయ్య తన భార్య పిల్లల కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# యువ పాలకవర్గ ఆధ్వర్యంలో ఇర్విన్ సమగ్రాభివృద్ధి

★ఇర్విన్ నూతనసర్పంచ్, ఉపసర్పంచ్‌లను సత్కరించి అభినందించిన మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): ఇర్విన్ గ్రామపంచాయతి సర్పంచ్, ఉపసర్పంచ్ మొదలు పాలకవర్గసభ్యులుగా గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన యువతరం ఎంపిక కావడం ఆనందకరమని ఇర్విన్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత గాదెమోని యాదయ్యగౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు, తాండాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ అగ్రనేతల సహకారంతో ఇర్విన్ గ్రామంలో నెలకొన్న ప్రజాసమస్యలన్నింటిని పరిష్కరించేలా ముందుకు సాగాలని నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్‌గా ఎన్నికైన గాదెమోని దళపతిగౌడ్‌లను ఆయన కోరారు. ఈ మేరకు గురువారం ఇర్విన్ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కోటయ్య, ఉపసర్పంచ్‌గా ఎంపికైన దళపతిగౌడ్‌లను స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ యాదయ్యగౌడ్ సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ సర్పంచ్‌గా తాను ఇర్విన్‌లో ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ సబ్‌స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటువంటి ప్రజోపకరాలకు ప్రాధాన్యతనిచ్చి అప్పటి ప్రభుత్వాల సహకారంతో పూర్తిచేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇర్విన్ కొత్త మండల ఏర్పాటుతో గ్రామపంచాయతి పరిధిలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లి, రెడ్డిపురం, గాంగ్యనగర్‌తాండల రహదారులను బీటిగా మార్చేలా గ్రామపంచాయతి నూతన పాలకవర్గం కృషిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి చేపట్టే పంచాయతి పాలకవర్గ నిర్ణయాలన్నింటిని కాంగ్రెస్‌తో పాటు ప్రజలంతా మద్ధతు ఇస్తారని మాజీ సర్పంచ్ యాదయ్యగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ఈ నెల 21నుంచి ధ్యాన అంతర్జాతీయ దినోత్సవ సంబరాలు

- భారీగా తరలిరానున్న తెలుగు రాష్టాల ధ్యానులు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి








కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామసమీపంలోని మహేశ్వర మహా పిరమిడ్‌లో ఈనెల 21 నుండి31 వరకు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రతియేటా డిసెంబర్ నెలలో నిర్వహించే ఈ ఉత్సవాలకు దేశ నలుమూలలతో పాటు రెండు తెలుగు రాష్టాల నుంచి ధ్యానులు భారీగా తరలివస్తారని, ఈ యేటా కూడ అంతర్జాతీయ దినోత్సవ సంబరాలకు ధ్యానులు తరలిరానున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు పిరమిడ్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం విజయభాస్కర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు. వివిధ రాష్టాల నుంచి పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు కడ్తాల్ పిరమిడ్ కు తరలిరానున్నారని, 11 రోజుల పాటు ధ్యానం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ధ్యాన గురువుల సందేశాలు ఉంటాయని ఆయన వివరించారు. ఈ సమావేశంలో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు దామోదర్‌రెడ్డి, మాధవి, మీడియా కోర్డినేటర్ విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవనంపై నుండి క్రిందపడి మేస్త్రి మృతి



శంకర్పల్లి మెజర్ న్యూస్ (డిసెంబర్ 18) ఓ భవనం పై నుండి ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి ఓ మే మృతి చెందిన సంఘటన శంకరపల్లి పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్డులో బీడీఎల్ చౌరస్తా దగ్గరలో సాంక్టం హోమ్స్ వారు నిర్మిస్తున్న భవనం పై నుండి అందులో పనిచేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అనరులోహక్ (31) ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. మృతుడు ఏడు నెలల క్రితం పని నిమిత్తం తన అన్నతో కలిసి శంకరపల్లికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం రోజున శంకర్పల్లి పట్టణ కేంద్రంలోని సాంక్టం హోమ్స్ వారు నిర్మిస్తున్న భవనంలో రోజు మాదిరిగానే సీలింగ్ పని చేస్తుండగా కాలు జారిపడి కిందపడ్డాడు. అక్కడున్నవారు వెంటనే చికిత్స కోసం మొదట లలిత ఆసుపత్రికి తీసుకువెళ్లగా, తిరిగి మెరుగైన వైద్యం కోసం పటాన్చెరువులోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఆసుపత్రి వైద్యులు అతని పరిశీలించగా అప్పటికే అనరులోహక్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సాంక్టం హోమ్స్ వారు నిర్మించే భవన నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఇష్టానుసారం వ్యవహరించడం వలన తన సోదరుడు మృతి చెందాడని, తన సోదరుని మృతికి కారణమైన యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శంకరపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## నర్సాయపల్లి సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తా

- తనపై నమ్మకంతో సర్పంచ్‌గా గెలిపించిన ప్రజలు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులందరికి కృతజ్ఞతలు : నర్సాయపల్లి సర్పంచ్‌గా గెలుపొందిన కొత్త జ్యోతిపాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నదని నర్సాయపల్లి గ్రామపంచాయతి నూతన సర్పంచ్‌గా గెలుపొందిన కొత్త జ్యోతిపాండుగౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికి అందేలా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు, పాలకవర్గం సలహాలు, సూచనలు పాటిస్తూ నర్సాయపల్లి గ్రామపంచాయతి సమగ్రాభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈమేరకు నర్సాయపల్లి గ్రామంలో గురువారం సర్పంచ్‌గా గెలుపొందిన కొత్త జ్యోతిపాండుగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ సర్పంచ్‌గా గెలిపించిన గ్రామస్థులు, గెలుపుకు రాత్రింబవళ్ళు అంకితభావంతో కృషిచేసిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె చెప్పారు. తన గెలుపును అడ్డుకోవాలని కొందరు చేసిన కుఠిలయత్నాలను తిప్పికొట్టి ప్రజలంతా తనకు మద్ధతిచ్చారని, సర్పంచ్‌గా తన గెలుపు ప్రజా విజయమని జ్యోతిపాండుగౌడ్ అన్నారు. రాబోవు రోజుల్లో నర్సాయపల్లిని సమస్యలు లేని గ్రామపంచాయతిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నూతన సర్పంచ్ పేర్కొన్నారు.

# పిల్లిగుండ్ల ఉపసర్పంచ్‌గా ధరణి రమేష్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) శంకర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామఉపసర్పంచ్ గా ధరణి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 14న జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల్లో నాలుగో వార్డ్ నుంచి అత్యధిక మెజార్టీతో ధరణి రమేష్ గెలుపొందారు. ఈ సందర్భంగా ధరణి రమేష్ మాట్లాడుతూ తనకు వార్డు సభ్యునిగా, ఉప సర్పంచ్ గా అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ అవకాశం కల్పించిన సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డికి, వార్డు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

## కడ్తాల్‌లో తాగునీటి సమస్యను పరిష్కరించిన నూతన సర్పంచ్ భిక్షపతి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18):కడ్తాల్ గ్రామపంచాయతి పరిధి లోని 7, 8 వార్డుల ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించే బోర్‌పంపు గతకొన్ని రోజులుగా పనిచేయకపోవడంతో ఆయా వార్డుల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ నూతన సర్పంచ్‌గా గెలుపొందిన రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్‌గా ఎంపికైన ఈరెడ్డి యాదగిరిరెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి కాలనీలను సందర్శించి బోర్‌పంపుకు మరమ్మత్తు చేయించారు. దీంతో తమ నీటి అవసరాలు తీరడం పట్ల ఆయా కాలనీల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిప్పళ్ల యాదయ్య, వరికుప్పల సత్యం, కోస్కే యాదయ్య, ఇమ్రాన్ బాబా, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శనలు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : శ్రీనటేశ్వరి ఫౌండేషన్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆధ్వర్యంలో లాస్య వాహిని పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ భాగవతుల సేతురామ్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార గ్రహీత డా.వేదాంతం సత్య నృసింహ శాస్త్రి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లాస్య వాహిని గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు సంప్రదాయ కళలను కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కూచిపూడి నాట్యంలో శాస్త్రీయత దాగి ఉందన్నారు. 2012 నుంచే సంస్థను స్థాపించి అనేక మంది కళాకారులుగా తీర్చిదిద్దడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నాట్య గురువు నివేదిత వంగల శిష్యులు ఎం.మనస్విని, ఎస్.విష్ణుప్రియ, కె.అలేఖ్య, సిహెచ్. రిషిత ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీనియర్ లైఫ్ స్టైల్ జర్నలిస్ట్ రమ రావి , కళానిధి మంజు లత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# బండ రావిరాలలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ

### భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు





అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) : అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి బండరావిరాల గ్రామంలో సర్పంచ్‌గా కందికంటి విజయ్ కుమార్ ఘన విజయం సాధించడంతో గురువారం గ్రామంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కట్ట మైసమ్మ దేవాలయం వద్ద తనతో పాటు గెలిచిన వార్డు సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నూతన వార్డ్ నెంబర్లు, ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాండ్ మేళం, బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. గ్రామంలోనీ అన్ని వార్డులలో మహిళలు, యువకులు చిన్నారుల నృత్యాలతో కోలహాలంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ వార్డ్ సభ్యులకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. తనను గెలిపించిన ఓటర్లకు సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ దండం పెడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఓటేసిన గ్రామ ప్రజలను కలిసి మరోసారి విజయ్ వారి ఆశీర్వాదాలను తీసుకున్నారు. యువకులు అభివాదంచేస్తూ ముందుకు సాగారు. అడుగడుగునా జనం నీరాజనాలతో విజయోత్సవ ర్యాలీ అట్టహాసంగా కొనసాగింది. డీజే సౌండ్ స్టెప్పులు మహిళల, యువకుల నుత్యాలతో గ్రామం హెూరెత్తింది. ఈ ర్యాలీ మైసమ్మ దేవాలయం నుంచి గ్రామ ప్రతి వార్డుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, వార్డు సభ్యులు కన్నె భారతి యాదవ్, యడవెల్లి సుస్మిత, ఏర్పుల హరికృష్ణ, కందికంటి అనూష, గుండ్ల భవాని, దూసరి శంకర్ మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తి భావంతోనే ముక్తి సాధ్యం – ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) భక్తి భావంతోనే ముక్తి సాధ్యమని ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము చెప్పారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వాములకు ఇరుముడి ని ఎత్తి స్వాములను భక్తి గీతాలు ఆలపిస్తూ శబరిమలై కి సాగనంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మనిషి బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు. అనంతరం వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామంలో మృతి చెందిన నేనావత్ జీజ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లి, కర్కల్ పహాడ్ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమాలలో శ్రీను నాయక్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18)గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు.గురువారం అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన రాజేశ్వరి మల్లేష్,ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్ మరియు పదిమంది వార్డు సభ్యులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలు అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో నూతన వార్డు సభ్యులు మల్లేష్,ప్రేమ హన్మ, జయందర్, సిత భాస్కర్,సీతారాం,కవిత మణిపాల్, దేవేందర్, తావుర్య, మాజీ ఎంపీపీ అనిత విజయ్.తాండ నాయకులు తావుర్య, శంకర్, గేమ్య, రాంజ్య, రాములు,పురుషోత్తం,హరిలాల్, పాండు, కృష్ణ,లక్ష్మణ్, కుమార్, వశాంత్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల డిమాండ్లు నెరవేర్చి భూసేకరణ చేపట్టాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18) గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితుల డిమాండ్ లు పరిష్కరించి భూ సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండ తండా భూ నిర్వాసితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ డిమాండ్లను వివరించారు. ఈ సందర్భంగా వారు ఎకరా కు కోటి 20 లక్షలు పరిహారం, ఫ్యూచర్ సిటీలో 500 గజాలు స్థలం ఇచ్చి ప్రతి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించాకే భూమి అప్పగిస్తామని వారు కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో బాధిత రైతులు పత్య నాయక్, బోడియ, రవి రాథోడ్, బాలు, రాజేందర్, మణిపాల్, జైపాల్ ,శివరాం, గన్య, పాండు, విజేందర్, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ ప్రత్యేక జోన్ కావాలి..

### –" జనాభా ఆధారంగా 8 డివిజన్లు ఏర్పాటు చేయాలి" -"కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతిపత్రం"




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 18):బడంగ్‌పేట్ సర్కిల్ ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించి, జనాభా ప్రమాణాల మేరకు ఒక్కో డివిజన్‌కు 15 వేల నుంచి 20 వేల ఓటర్లతో మొత్తం 8 డివిజన్లు ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బడంగ్‌పేట్ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ప్రస్తుతం వేగంగా అభివృద్ధి జరుగుతోందని,
మళ్లీ ఎన్నికలు జరిగే నాటికి ఒక్కో డివిజన్‌లో 40 వేల నుంచి 50 వేల ఓటర్లు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటి నుంచే శాస్త్రీయంగా డివిజన్ల పునర్విభజన చేయడంఅత్యవసరమని వారు పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే డివిజన్లకు పాత గ్రామాల చారిత్రక పేర్లనే పెట్టాలని,అది ప్రజల భావోద్వేగాలకు, స్థానిక గుర్తింపుకు న్యాయం చేసినట్టవుతుందని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వైస్ మాజీ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ మాజీ అధ్యక్షులు పుట్టగళ్ల జగన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పుట్టగాళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నల్ల కలెక్షన్లు వాడితే .. జైలుకే!

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో అక్రమ నల్లా కనెక్షన్ల దందాపై జలమండలి ఉక్కుపాదం మోపింది. పైపులైన్ల నుంచి అనధికారికంగా నీటిని తోడేస్తున్న వారిపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు విజిలెన్స్ విభాగం కొరడా ఝుళిపించింది. సీతారాం బాగ్ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా అక్రమ కనెక్షన్లు తీసుకున్న తొమ్మిది మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, మిగతా వారికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది.
అసలేం జరిగిందంటే..జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం. 4 (రెడ్ హిల్స్) పరిధిలోని సీతారాం బాగ్ లో-లెవెల్ సెక్షన్ ఏరియాలో ఇటీవల జీహెచ్ఎంసీ కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టింది. దీన్నే అదునుగా తీసుకున్న కొందరు స్థానికులు చేతివాటం ప్రదర్శించారు. ఆయా ఇళ్లకు ఇప్పటికే అధికారికంగా నల్లా కనెక్షన్లు ఉన్నప్పటికీ.. అత్యాశతో రోడ్డు పనుల మాటున అధికారుల అనుమతి లేకుండా అదనంగా మరో 15 అక్రమ కనెక్షన్లను సొంతంగా వేసుకున్నారు.

మెరుపు దాడులు.. కేసులు నమోదు

పైపులైన్ల నుంచి అక్రమంగా నీటిని వాడుకుంటున్నారన్న సమాచారంతో జలమండలి విజిలెన్స్ బృందం రంగంలోకి దిగింది. తనిఖీల్లో మొత్తం 9 మంది వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా 15 కనెక్షన్లు తీసుకున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ అక్రమ కనెక్షన్లను తొలగించడమే కాకుండా, బాధ్యులైన తొమ్మిది మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.